క్లుప్తంగా

గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి


వినతి పత్రం అందజేస్తున్న వెంకటేష్

భువనగిరిటౌన్ : ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరుపుకునే వేడుకల్లో తప్పనిసరిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి వేడుకలు జరుపుకునే విధంగా చర్య తీసుకోవాలని కోరుతూ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి ఆయన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోతరాజు శేఖర్, బీరం రామదాసు పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయాలను పరిరక్షించాలి

రాజాపేట : హిందూ సంప్రదాయాలను పరిరక్షించాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ కార్యవాహ బౌద్ధిక్ ఎర్ర నర్సింగరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పబ్బోజు శ్రీనివాస్, నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

కాటేపల్లిలో పంటల పరిశీలన


బెండ చేనును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారుల బృందం

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో పలువురు రైతులు సాగు చేస్తున్న పంటలను సోమవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు శివరాత్రి వెంకటేష్ సాగు చేస్తున్న బెండ చేనును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, మండల ఉద్యానవన అధికారి నసీమ, జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్, ఏఈఓ రమేష్, రైతు వెంకటేష్, రవి, నాగేష్, విష్ణు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోరేటి రాములు, బొల్లు యాదగిరి, మామిడాల సోమయ్య, యాకయ్య, బర్మా బాబు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్ : పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల 1104 యూనియన్ డైరీని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, మీర్జా షకీల్ బేగ్, రమేష్, సత్యనారాయణ, బాబుగౌడ్, ఆంజనేయులు, రామిరెడ్డి, సత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా పవన్

వలిగొండ : అఖిల భారత గౌడ సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన వట్టిపెల్లి పవన్ గౌడ్‌ను, యువజన విభాగం మండల అధ్యక్షుడిగా వట్టిపెల్లి అజర్‌గౌడ్‌లను నియమిస్తూ అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లం భాను చందర్ పాల్గొన్నారు.

రాకెట్ సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన


అవగాహన సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ క్లబ్ సభ్యులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఇంపాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రాకెట్ సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్యబట్ట, చంద్రయాన్, మంగళ్‌యాన్, ఆదిత్య ఉపగ్రహాల వివరాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, యాల శివప్రసాద్, ఏటీపీ మెగా డిడబ్ల్యూ రజిత పాల్గొన్నారు.

ఊరూరా శ్రీరామనామ స్మరణ

సాక్షి నెట్‌వర్క్ : అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జిల్లాలోని ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముడి ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు.. భజనలు.. రామ భక్తుల కోలాటాలతో పల్లెలు, పట్టణాలు శ్రీ రామ నామస్మరణతో మార్మోగాయి. అయోధ్య రామాలయ ప్రారంభ కార్యక్రమాన్ని కనులారా తిలకించేందుకు ఆలయాల్లో ఎల్ఈడీలు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో హోమాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భువనగిరిలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, పీవీ శ్యామ్ సుందర్‌రావు, మాజీ డీఎస్పీ నళిని, బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి కోదండరామస్వామి ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రామన్నపేట మండలం వెల్లంకిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, చౌటుప్పల్ మండలంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీ జేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.


భువనగిరి : శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


భువనగిరి : శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో హోమం నిర్వహిస్తున్న మాజీ డీఎస్పీ నళిని


చౌటుప్పల్ : హనుమాన్‌నగర్ కాలనీలో కలశపూజ చేస్తున్న భక్తులు


రామన్నపేట : వెల్లంకిలో..


అడ్డగూడూరు : ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు


సంస్థాన్ నారాయణపురం : చిమిర్యాలలో


భువనగిరి : వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..


చౌటుప్పల్‌లో..


తుర్కపల్లి: మాధాపూర్‌లో హోమం నిర్వహిస్తున్న భక్తులు


మోటకొండూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


మోత్కూరు : కొండాపురంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


భువనగిరి రూరల్ : నాగిరెడ్డిపల్లిలో..


భువనగిరి : అన్నదానం చేస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లిలో..


భువనగిరి : ఎండీ మహమూద్ ఆధ్వర్యంలో..


బొమ్మలరామారం : పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


యాదగిరిగుట్ట రూరల్: అన్నదానాన్ని చేస్తున్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు


ఆత్మకూరు(ఎం) : శ్రీరాముడి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వర స్వామి దేవాలయంలో..


వలిగొండ : ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


రాజాపేటలో శ్రీరాముడి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు


ఆలేరురూరల్ : రెడ్డిగూడెంలో శ్రీరాముడి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారులు


గుండాల : హనుమాన్ దేవాలయంలో..


ఆత్మకూరు(ఎం): వివిధ వేషధారణలో బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి : జైశ్రీరామ్ ఆకారంలో కూర్చున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు


భువనగిరి : కోలాట ప్రదర్శనలో పాల్గొన్న పాల్గొన్న మహిళలు


మోత్కూరు : సాయిబాబా ఆలయంలో..

అస్సాం సీఎం దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : అస్సాం రాష్ట్రంలోని సునీత్‌పుర్ జిల్లాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రపై జరిగిన దాడిని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, నరేందర్‌రెడ్డి, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ,శ్రీను, గుండు శ్రీను, తండు సత్తయ్య, సమీర్, పల్లపు సమ్మయ్య, నర్సింహ, లక్ష్మయ్య, నర్సయ్య, నాగయ్య, జనార్దన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అస్సాం సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన సీస ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, రవీందర్‌గౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గందమల్ల కిష్టయ్య, మంగ నర్సింహులు కూతురు, ఆలేరు అరుణ, సముద్రాల నర్సింహులు కుటుంబాలను సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు పుట్ట మల్లేషం, శ్రీనివాస్, హరినాథ్, బాలస్వామి, వెంకటేష్, నాగరాజు, రామనర్సయ్య, శోభన్‌బాబు, రాములు, శ్రీనివాస్, పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌లకు గ్రామాల కేటాయింపు

ఆత్మకూరు(ఎం): తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌లకు గ్రామాలను కేటాయించినట్లు తహసీల్దార్ జాల కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ ముక్కెర్ల రవికి కప్రాయపల్లి, టి. రేపాక, ఉప్పలపహడ్, మోదుభావిగూడెం, పారుపల్లి, సారగండ్లగూడెం, రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి, పల్లెపహడ్, పాలడుగు సంజీవకు ఆత్మకూరు(ఎం), తిమ్మాపురం, రాయిపల్లి, మొరిపిరాల, సింగారం, మోదుగుకుంట, కొరటికల్, గొనే నవనీతకు పల్లెర్ల, లింగరాజుపల్లి, కూరెల్ల, రాఘవాపురం, తుక్కాపురం, పుల్లాయిగూడెం, సర్వేపల్లి గ్రామాలను కేటాయించినట్లు తెలిపారు.

అరాచకం సృష్టిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్: శాంతియుతంగా ఉన్న ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని మల్లాపురం గ్రామంలో అధికారులు కూల్చివేసిన భవనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ కర్రె వెంకటయ్య తన సొంత నిధులను వెచ్చించి యువజన సంఘం భవనాన్ని నిర్మిస్తే అది అక్రమ కట్టడం అని కూల్చివేయడం దారుణమన్నారు. అక్రమ నిర్మాణం అని తెలితే ఆ నిర్మాణాన్ని సీజ్ చేసి సంబంధిత అధికారుల స్వాధీనం చేసుకుని ఆయా ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజల అవసరాలకు ఉపయోగించుకునే అవకాశం ఉన్నా కక్ష పూరితంగా భవనాన్ని కూల్చివేయడం ఎంత వరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్‌పార్టీకి భయం వేస్తుందని అందుకే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కక్ష సారింపు చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, సర్పంచ్ తొటకూరి బీరయ్య పాల్గొన్నారు.


మల్లాపూర్‌లో కూల్చివేసిన భవనాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రమదానం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీతో తీయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం సోమనర్సయ్య, కార్యదర్శి మల్లెపాక నరేష్, నాయకులు కందుకూరి రమేష్, చిప్పలపల్లి గోవర్దన్, కందుకూరి వినోద్, గడ్డం రమేష్, కందుకూరి మురళీ, బుషిపాక సత్తయ్య, జంగ సురేష్, చిప్పలపల్లి రమేష్, కందుకూరి శ్రీను, విక్రమ్‌రెడ్డి, మెంట నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో రేకుల షెడ్డు ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామీణ వైద్యుడు కోక భిక్షం రూ.1.60లక్షల వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్డును సోమవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతల విజయభాస్కర్‌రెడ్డి, చేతరాశి అంజయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు మదూరి వెంకట్‌రెడ్డి, చిన్న నర్సిరెడ్డి, పసునూరి చంద్రయ్య, మొగుళ్ల తిరుపతిరెడ్డి, పెద్ద రవి, బాసాన్‌రవి, వెంకట్‌రెడ్డి, కోక రేణుక, గణేష్, పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

రామన్నపేట అభివృద్ధికి కృషి


రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : రామన్నపేట అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం మంజూరులో రాజకీయ నాయకులు జోక్యం ఉండకూడదన్నారు. లబ్ధిదారుల అర్హతలను గుర్తించే అధికారం అధికారులకు మాత్రమే ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఐటీ సెక్టార్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, తహసీల్దార్ లాల్‌బహదూర్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు గోదాసు శిరీష, గుత్తా నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బడుగు రమేష్, వనం హర్షిని, పూస బాలమణి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మదూరి జ్యోతి, ఏనుగు పుష్ప, గోగు పద్మ, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, సీనియర్‌అసిస్టెంట్ గాలయ్య, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, క్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి


దుకాణదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ అధికారులు

మోత్కూరు : రోడ్డు విస్తరణకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం పట్టణంలో ప్రధాన రోడ్డు వెంట ఉన్న నివాస గృహాల యజమానులను, దుకాణదారులను కలిసి మాట్లాడారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రవణ్, నర్సింహ చారి, భీముడు, శ్రీను పాల్గొన్నారు.

మునిపంపులలో వికసిత భారత్ సంకల్పయాత్ర

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో సోమవారం వికసిత భారత్ సంకల్పయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీలు, ఆరోగ్యబీమా, విశ్వకర్మయోజన, మోదీ పదేళ్లపాలనలో జరిగిన అభివృద్ధి పనులను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. అనంతరం సర్పంచ్ యాదాసు కవిత, ఎంపీటీసీ గాదె పారిజాతలను వికసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు ఏలూరి శ్యాం ,మాజీసర్పంచ్ కట్ట యాదయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల ఎంపిక

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో భువనగిరిలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి గణితం టాలెంట్ టెస్ట్‌లో మున్సిపల్ పరిధిలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు డబ్బీకార్ కిషన్‌రాజ్, అప్పిడి హర్షవర్ధన్‌రెడ్డిలు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ నరేశ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సువర్ణ, తదితరులుఅభినందించారు.

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినులు సీహెచ్.తేజశ్రీ ప్రథమ, పి.సరయు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి మ్యాథ్స్ టీచర్లు జి.రవి, జె.ప్రవీణ్‌కుమార్, జి.మంజుల, బి.వెంకటయ్యలు అభినందించి సన్మానించారు.

నక్షబాటలో ఉందని భవనం కూల్చివేత


అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేసిన అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: నక్ష బాటలో అక్రమంగా భవనాన్ని నిర్మించారని మండలంలోని మల్లాపురం గ్రామంలో ఓ భవనాన్ని ఆదివారం అర్ధరాత్రి పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య ఒక భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం నక్ష బాటలో చేపట్టాడని, ఇటీవల మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థలాన్ని డీఎల్‌పీఓ సందర్శించి విచారణ చేశారు. ఆ తరువాత రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. నిర్మాణం నక్షబాటలోనే ఉన్నట్లు తహసీల్దార్ ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. దీంతో పోలీసులు ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్‌తో నిర్మాణాన్ని జేసీబీతో కూల్చివేశారని ఎంపీఓ చంద్రశేఖర్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గుండాల : ఎలాంటి అనుమతులు లేకుండా బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ యాకన్న తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బండకొత్తపల్లి గ్రామానికి చెందిన ననుబోతు రాజు బిక్కేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.